## ఎడ్యుకేషన్ అవార్డు అందుకున్న ఉపన్యాసకులు మహేందర్

**వికారాబాద్, సెప్టెంబర్18, ప్రభాతవార్త:**




ఆంధ్రప్రదేశ్ గుంటూరులో ఓ ప్రవేటు స్కూల్లోప్రైవేటు టీచర్స్ అసోసి యేషన్ ఆధ్వర్యంలోపాన్ ఇండియా ఎడ్యుకేషన్ అవార్డ్స్ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య తిథిలుగా 14 డిగ్రీలు సాధించిన మహర్షి చంద్రసాగర్, జనసేన నాయకు రాలురజిని, సినీనటుడు బద్రంలు హాజరయ్యారు. ఉపన్యాస కులుగా సేవలందించినవికారాబాద్‌కు చెందిన టి. మహేందర్‌కు పాన్ఇండియా ఎడ్యుకేషన్ అవార్డును ముఖ్యతిథులు అందజేశారు. ఈ విషయమై స్థానిక ప్రైవేటు టీచర్స్ అసోసియేషన్ సభ్యులు మహేందర్‌కు శుభాకాంక్షలు తెలిపారు.



రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త

## కాలేజ్ భవన నిర్మాణ పనులను తనిఖీ చేసిన కలెక్టర్

**మేడ్చల్, సెప్టెంబర్ 18. ప్రభాతవార్త** ః తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ అప్గ్రేటెడ్ మహిళా రెసిడెన్షియల్ స్కూల్, కాలేజ్ భవన నిర్మాణం పనులపై ప్రత్యేక శ్రద్ధ వహించి త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి ఆదేశించారు. మేడ్చల్ మండలంలోని సోమారం గ్రామంలో నిర్మిస్తున్న తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ అప్గ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ జూనియర్ కాలేజ్ భవన నిర్మాణాన్ని గురువారం జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ భవన నిర్మాణ పనులు ఏ ఏ పనులు పెండింగ్లో ఉన్నాయని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు ప్రాధాన్యత క్రమంలో అత్యవసరమైన నిర్మాణాలను ముందుగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. డార్మెంటరీ తరగతి గదులు, కిచెన్ టాయిలెట్స్ వంటి వాటిని ముందుగా పూర్తి చేసుకుని వినియోగించుకోవాలని తెలిపారు. బోడుప్పల్ లో ప్రైవేటు బిల్డింగ్ లో నిర్వహిస్తున్న ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్‌ను దసరా సెలవుల లోపు తరలించాలని ఆర్సిఓను ఆదేశించారు. నిర్మాణ పనులను చేపట్టాలని అత్యవసరమైన వాటిని ముందుగా పూర్తి చేసుకుని భవనాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ అధికారులను సూచించారు. మేడ్చల్ ఎమ్మార్వో భూపాల్ ఆర్ సి ఓ నాగార్జున ప్రిన్సిపల్ మమత పాల్గొన్నారు.

## మున్సిపల్ కమిషనర్ యాదగిరి



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబరు 18, ప్రభాతవార్త :** దసరా తర్వాత వివిధ విభాగాల ప్రక్షాళన చేస్తామని తాండూరు పుర పాలక సంఘం కమిషనర్ యాదగిరి తెలిపారు. ఆయా విభాగాలలో ఒనెల కొన్న ఖాళీలను భర్తీ చేసేందుకుకలెక్టర్ ప్రతీక్ జైన్, ఎమ్మెల్యే బీ. మనోహర్‌రెడ్డి దృష్టికి తెస్తామన్నారు. గురువారం కమిషనర్ మాట్లాడుతూ 20 రోజుల క్రితమే తాను బాధ్యతలు చేపట్టానని, ఆఫీసు ప్రక్షాళన ఎంతో ముఖ్యమని భావించినట్లు తెలిపారు. టౌన్‌ప్లానింగ్ రెగ్యులర్ అధికారి నియామకం, ఇంజనీరింగ్ సెక్షన్‌లో పనుల వేతమంతం, పారిశుద్ధ్య పనుల నిర్వహణ, రెవెన్యూ విభాగంలో అవినీతి తదితర అంశాలు తన దృష్టికి వచ్చాయని చెప్పారు. దసరా తర్వాత ఆయా విభాగాల పనితీరు మెరుగుపడేలా చర్యలు చేపడతామని ఆయన స్పష్టం చేశారు. ప్రస్తుతం రెవెన్యూ విభాగంలో ఖాళీలు ఉన్నందున తమ సిబ్బందిలో ఒకరికి అదనపు బాధ్యతలు అప్పగిస్తామన్నారు. ప్రస్తుతం ఇద్దరు శానిటరీ ఇన్‌స్పెక్టర్లు ఉన్నారని తెలిపారు. రెగ్యులర్ అధికారి వచ్చేంత వరకు వారిద్దరి ద్వారా పట్టణ శానిటేషన్ పనులు కొనసాగిస్తామని చెప్పారు. ఉదయం పూట వార్డుల పర్యవేక్షణ చేపడతామని, కార్మికుల హాజరు పట్టిక ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తామని స్పష్టం చేశారు. వార్డుల్లో మురుగునీటి కాల్వల శుభ్రత, చెత్త సేకరణ సక్రమంగా జరిగేలా చర్యలు చేపడతామన్నారు. మున్సిపల్ ఆఫీసులో పనిచేస్తున్న అధికారులు, సిబ్బంది రెగ్యులర్‌గా విధులకు హాజరయ్యేలా చేస్తామని స్పష్టం చేశారు. రెవెన్యూ విభాగంలో అవినీతిపై స్పందిస్తూ..లోగడ జరిగిన సంఘటనలు పునరావృతం కాకుండా ప్రజలకు జవాబుదారీగా వ్యవహరిస్తామని ఆయన భరోసా ఇచ్చారు. వీధి దీపాల నిర్వహణ, మంచినీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. ప్రజలు నేరుగా తమ సమస్యలపై ఆఫీసుకు రావాలని సూచించారు. పనులు పెండింగ్ కాకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ఇండ్ల పర్మిషన్, సర్టిఫికేట్ల జారీ, ఇంటి నెంబర్ల కేటాయింపు తదితరవాటిలోఅవినీతికి చోటు ఉండదని స్పష్టం చేశారు. ఎవరైనా లంచాలు అడిగినా, పనులుజాప్యం చేసినా నేరుగా తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రతినెలా రెండుసార్లు ప్రజలకు రెండు గంటల పాటు సమయం కేటాయించేలా ఓకార్యక్రమం చేపట్టే యోచనలో ఉన్నామని కమిషనర్ యాదగిరి వెల్లడించారు.

## భద్రత, నేరాల నియంత్రణ దిశగా కార్డన్ సెర్చ్
### డీసీపీ నంద్యాల కోటిరెడ్డి
#### 300 ఇండ్ల తనీఖీ,20 వాహనాల సీజ్




**మేడ్చల్, సెప్టెంబర్ 18. ప్రభాతవార్త ః** ప్రజల భద్రతను కాపాడటం, అసాంఘిక కార్యకలాపాలను అరికట్టటం, నేరాలను అదుపులో ఉంచటం వంటి ముఖ్య లక్ష్యాలతో సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధి మేడ్చల్ మున్సిపాలిటీలో గురువారం సాయంత్రం భారీస్థాయిలో కార్డన్ సెర్చ్ ఆపరేషన్ జరిగింది. ఈ ప్రత్యేక తనిఖీ చర్యల్లో మొత్తం 176 మంది పోలీసు సిబ్బంది రంగంలోకి దిగి మున్సిపాలిటీ పరిధిలోని నాలుగో వార్డులో గల సుమారు 300 ఇళ్లను ఇంటింటికీ వెళ్ళి క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ ఆపరేషన్‌లో ప్రతి ఇంటి వద్ద నివసిస్తున్న వ్యక్తుల వివరాలు జాగ్రత్తగా సేకరించారు. మొత్తం మీద దాదాపు 1000 మంది వ్యక్తుల ఆధార్, గుర్తింపు కార్డులు, ఉద్యోగాలు, ప్రస్తుత కార్యకలాపాలు, వారి రికార్డులపై పోలీసులు దృష్టి సారించారు. నేరాల నివారణకు సహకరించే విధంగా ఈ వివరాలు భవిష్యత్తులో ఉపయోగపడతాయని అధికారులు పేర్కొన్నారు.

**వాహనాల తనిఖీ – 20 వాహనాల సీజ్....**

పోలీసుల తనిఖీల్లో రోడ్లపై నడుస్తున్న వాహనాలపై కూడా గట్టి పర్యవేక్షణ కొనసాగింది. ఇందులో భాగంగా సరైన రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్లు, బీమా పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్ వంటి డాక్యుమెంట్లులేని 18ద్విచక్ర వాహనాలు, రెండు కార్లను స్వాధీనం చేసుకున్నారు. అదే సమయంలో ట్రాఫిక్ విభాగం తనిఖీల్లో 188 వాహనాలపై పెండింగ్‌ల ఉన్న రూ.91 వేల విలువైన ట్రాఫిక్ చలాన్లు అక్కడికక్కడే వసూలు చేశారు. మద్యం తాగి వాహనాలు నడుపుతున్నకొంతమందిని డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో పట్టుకున్నారు.డ్రైవింగ్ లైసెన్స్‌లేనివారు నిబంధనలుఉల్లంఘించడంతో 15 వాహనాలను పోలీసులు సీజ్ చేశారు.

**మత్తు పదార్థాల కేసులు..**

ఈ కార్డన్ సెర్చ్‌లో భాగంగా మూడు లిక్కర్ కేసులు రెండు గంజాయి కేసులు నమోదు చేశారు. నిషేధిత మత్తు పదార్థాలు కలిగి ఉన్న వారిని అదుపులోకి తీసుకొని సంబంధిత చట్టాల ప్రకారం కేసులు నమోదు చేశారు.

**డీసీపీ నంద్యాల కోటిరెడ్డి హెచ్చరికలు..**

ఈ ఆపరేషన్ అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీసీపీ నంద్యాల కోటిరెడ్డి మాట్లాడుతూ మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోపాత నేరస్తుల కదలికలు, అసాంఘిక వ్యక్తుల చర్యలు, అక్రమ వాహనాల సంచారం నిరంతరం పర్యవేక్షణలో ఉంటాయని, ప్రజలు ప్రశాంత వాతావరణంలో జీవించేలా పోలీసు శాఖ ఎల్లప్పుడూ కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఎటువంటి నేరానికి తావు లేకుండా నిరంతరం నిఘా ఉంటుందని అన్నారు. ప్రతి కాలనీ కూడళ్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, ఆన్‌లైన్ మోసాలకు బలి కాకుండా జాగ్రత్తగా ఉండాలని, బ్యాంకు ఖాతా వివరాలు అడిగే అనుమానాస్పద కాల్స్, ఈమెయిల్స్‌కు స్పందించరాదని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100 లేదా స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని, సమాచారం ఇచ్చినవారి పేరు,వివరాలు గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు.

**భారీ స్థాయిలో పాల్గొన్న పోలీసులు...**

ఈ ప్రత్యేక ఆపరేషన్‌లో మేడ్చల్ అడిషనల్ డీసీపీ పురుషోత్తం,ఏసీపీ శంకర్ రెడ్డి, సీఐ సత్యనారాయణ ప్రధాన బాధ్యతలు చేపట్టారు.అదనంగా 10 మంది సర్కిల్ ఇన్స్పెక్టర్లు, 20 మంది సబ్ ఇన్స్పెక్టర్లు, ఏఆర్ పోలీస్, ఎస్ఓటి, టాస్క్ ఫోర్స్, ట్రాఫిక్ విభాగం, మహిళా పోలీస్ బృందాలు పాల్గొని సమన్వయంతో తనిఖీలు జరిపారు.

**ప్రజలకు పోలీసుల సందేశం...**

ప్రజల భద్రత కోసం, ప్రాంతశాంతి కోసం ఈ చర్యలు చేపడుతున్నామని పోలీసులు తెలిపారు. నేరాల నివారణలో ప్రజలసహకారం ఎంతో ముఖ్యమైనదని, అనుమానాస్పద వ్యక్తులకదలికలు గమనించినప్పుడు పోలీసులకు వెంటనే సమాచారం అందించాలని, ప్రజల సహకారంతో నేరరహిత సమాజాన్ని నిర్మించగలమని పోలీసులు తెలిపారు.

## రోడ్డును విస్తరించినా.. తప్పని ట్రాఫిక్ కష్టాలు

- ఎమ్మెల్యే సార్... కొంచెం ఈ రహదారిని పట్టించుకోండి వాహనదారుల ఆవేదన
- పెంజర్ల రహదారిపై ట్రాఫిక్ సమస్య అధికారుల దృష్టికి ఎప్పుడు వస్తుందో?
- నిర్మాణం పూర్తయినా సమస్యలేనా? రహదారి పరిస్థితి ఇలా
- రోడ్డు మధ్యలో డివైడర్లు ఏర్పాటు చేయకపోవడమే-సమస్యకు మూల కారణం




***కొత్తూరు సెప్టెంబరు18,ప్రభాతవార్త :*** కొత్తూరుపురపాలిక కేంద్రం పాతజాతీయ రహదారి నుండి పెంజర్ల బైపాస్ వరకు 38 పీట్ల సిసిరోడ్డు నిర్మాణం పూర్తయింది. అయితే, ఈరోడ్డును నాణ్యంగా నిర్మించినప్పటికీ, ట్రాఫిక్ నియంత్రణకు సంబంధించి ఎటువంటి ముందస్తు జాగ్రత్త చర్యలు లేకపోవడంతోవాహనదారులు తీవ్రమైన సమస్యలను ఎదుర్కొంటున్నారు.దీనికితోడుస్థానిక దుకాణ దారులు, వీధి వ్యాపారులు కూడా తమతమ చిరు వ్యాపారాలను రోడ్డుపక్కలనే రోడ్డుపై స్థలంలో యదేచ్ఛగా నిర్వహిస్తుండడంతో సమస్య మరింత తీవ్ర రూపం దాలుస్తోంది.రోడ్డుపై పెరుగుతున్న రద్దీతో ట్రాఫిక్ జామ్‌లు సర్వ సాధారణంగా మారాయి.కొత్తూరు నుండి పెంజర్ల పరిసర గ్రామాలు,వాటిపరిధిలోని అంతర్జాతీయ పరిశ్రమలకు వెళ్లడంతో పాటు జాతీయ రహదారి బైపాస్ రోడ్డుతో అనుసంధానం అవ్వడానికి ఇదే ప్రధానమార్గం అవడంతో ఈ రహదారి చాలారద్దీగా ఉంటుంది. దీంతో ఈరహదారి రోజుకు వేల సంఖ్యలో వాహనాలతోనిత్యం రద్దీగా మారుతోంది. ముఖ్యంగా, ఉదయం, సాయంత్రం సమయాల్లో ఈ మార్గంలో ట్రాఫిక్ జామ్‌లు సర్వ సాధారణంగా మారిపోతునాన్నయి. దీనికి తోడు ప్రస్తుతం, పాత జాతీయ రహదారి నుండి జెపి దర్గాకు వెళ్లే ప్రధాన రహదారి నిర్మాణంలోఉంది. ఈకారణంగాదర్గావెళ్లే బస్సులు, ఇతరవాహనాలు కొత్తూరుపెంజర్లమార్గం ద్వారానే ప్రయాణి స్తున్నాయి.

**అక్రమ పార్కింగ్ ప్రధాన సమస్య**

ఈమార్గాన్ని ఉపయోగించే వాహనదారులు కార్లు, బైకులను రహదారిపైనే ఇష్టానుసారంగా పార్క్ చేసి దుకాణాలలో కొనుగోళ్లు చేస్తుండడం వల్ల ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలుగుతోంది. వాహనాలను నిబంధనలకు విరుద్ధంగా రోడ్డు మధ్యలోనే నిలిపివేయడం,సరైనట్రాఫిక్‌నియంత్రణ లేకపోవడం వల్ల చాలా సందర్భాల్లో వాహనాలు ఒకదాని కొకటితాకి డ్యామేజ్‌అవుతున్నాయి.

ఇటువంటి సంఘటనల కారణంగా వాహన దారులతో పాటు పాదచారులు, స్కూలు పిల్లలు, వృద్ధులుఈరోడ్డుపైనడవడానికి తీవ్రమైన ఇబ్బందు లను ఎదుర్కొంటున్నారు. దీనిపై చర్యలు తీసుకునే వారులేకుండాపోయారు. ఈ సమస్యలని ్నింటికీ ప్రధాన కారణం రోడ్డు వెడల్పుతో సంబంధం లేకుండా ముందుచూపుతో చిన్నదోపెద్దదో ఏదో ఒక డివైడర్ను రోడ్డు మధ్యలో ఏర్పాటు చేయకపోవడమే నని ప్రజలందరూ మాట్లాడు కుంటున్నారు. రోడ్డుని ర్మించినెలలుగడుస్తున్న ఇప్పటివరకు ఎటువంటి ప్రత్యక్ష చర్యలు కనిపించడం లేదు. స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నప్పటికీ, ఈ రహదారి సమస్యపై ఇప్పటి వరకు అధికారుల నుండి సరైన స్పందన రాలేదు. ప్రజలు ఎమ్మెల్యే శంకర్ ద్వారా పోలీస్ శాఖకు తగిన ఆదేశాలు ఇవ్వాలని, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ కోసంప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

**ట్రాఫిక్ పోలీసుల జోక్యం**

అవసరంఈ మార్గంలో ట్రాఫిక్ నియంత్రణ కొరత వాహనదారులకు తీవ్ర ఇబ్బందిగా మారింది. ట్రాఫిక్‌పోలీసులుపార్కింగ్ నియమాలను ఖచ్చితంగా అమలు చేయాలని, రోడ్డుపై అక్రమంగా నిలిపి ఉంచిన వాహనాలను వెంటనే తొలగించే విధంగాచర్యలుతీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.అదనపు ట్రాఫిక్‌పోలీసు సిబ్బందిని నియమించిట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించడం అవసరమని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

**శాశ్వతపరిష్కారంకోసం చొరవతీసుకోవాలనీ వాహనదారుల విజ్ఞప్తి**

ఈరహదారిప్రధానరహదారికి అనుసంధానమయ్యే కీలక మార్గం కావడంతో భవిష్యత్తులో ట్రాఫిక్ మరింత పెరిగే అవకాశం ఉంది. దీంతో సంబంధిత అధికారులు ఇప్పటి నుంచే చర్యలు తీసుకొని, రోడ్డు వెడల్పు, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ సమస్య పరిష్కారం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని స్థానికులు కోరుతున్నారు. ప్రభుత్వ విభాగాలు, పోలీస్‌శాఖ,ప్రజా ప్రతినిధులు ఈ సమస్యను శాశ్వతంగా పరిష్కరి ంచేదుకు ప్రజా ప్రయోజనార్థం రాజకీయాల కతీతంగా సమిష్టిగా కఠిననిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.



## సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలకుఎంపిడిఓ ఆఫీసులు కేటాయింపు

### జడ్పీకార్యాలయంను జిల్లా రిజిస్ట్రార్ ఆఫీస్‌కు కేటాయింపు
### కలెక్టరేట్ వద్ద హర్షం వ్యక్తం చేసిన నాయకులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబరు 18, ప్రభాతవార్త:** శామీర్‌పేట, మేడ్చల్ ఎంపిడిఓ ఆఫీస్ భవనాలను శామీర్‌పేట, మేడ్చల్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలకు, జడ్పీ కార్యాలయ భవనంను జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయంకు కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గురువారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ వద్ద మేడ్చల్ ఎఎంసి ఛైర్మన్ బి.నర్సింలుయాదవ్, మేడ్చల్ ఎ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జి.వేణుగోపాల్‌రెడ్డిలు ప్రభుత్వ జారీ చేసిన ఆ ఉత్తర్వులను విలేకరులకు వివరించారు. ఈ సందర్భంగ వారు విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వ ఉత్తర్వులను జిల్లా కలెక్టర్‌కు, అదనపు కలెక్టర్‌ను కలిసి ఉత్తర్వులను అందజేయటం జరిగిందని అన్నారు.శామీర్‌పేట సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంను శామీర్‌పేట ఎంపిడిఓ ఆఫీస్‌కు అనుకూలంగ ఉంటుందని ప్రజలకు అన్ని సౌకర్యాలు కల్గి ఉంటుందని, అదే విధంగ మేడ్చల్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంను కూడ మేడ్చల్ ఎంపిడిఓ ఆఫీస్‌ను కేటాయించి ప్రజలకు సౌకర్యంగా అనుకూలంగ ఉంటుందని, అదే విధంగా జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయం జిల్లా పరిషత్ కార్యాలయ భవనం వద్ద అన్ని సౌకర్యాలు ఉంటాయని ప్రజలకు సౌకర్యంగా ఉంటుందని భావించి ప్రభుత్వంకు మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి తోటకూర వజ్రేశ్‌యాదవ్, మేడ్చల్ ఎ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జి.వేణుగోపాల్‌రెడ్డిలు ప్రతిపాదనలు పంపటం జరిగిందని, దీనికి రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ప్రైవేట్ అద్దె భవనాల్లో కొనసాగుతున్న సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలను, జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయాలను ఎంపిడిఓ ఆఫీస్‌ల్లోకి, జిల్లా పరిషత్ ఆఫీస్‌ల్లోకి తరలింపునకు ప్రభుత్వం చర్యలు తీసుకుందని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు, వాటికి కేటాయించినందుకు మేడ్చల్ ఎఎంసి ఛైర్మన్ బి.నర్సింలుయాదవ్, మేడ్చల్ ఎ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జి.వేణుగోపాల్‌రెడ్డి, శామీర్‌పేట, మూడుచింతలపల్లి మండలాల కాంగ్రెస్ నాయకులు డి.వెంకటేశ, తుంకి రమేశ్, గడ్డం రమేశ్, ఊరడి వెంకటేశ, మేడ్చల్ ఎఎంసి డైరెక్టర్ తుంకి బిక్షపతి, నాయకులు మేడి మల్లేశ్, శ్రీనివాస్‌రెడ్డి, భరత్, శ్రీకాంత్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ఎ.భాస్కర్‌గౌడ్, సత్యనారాయణ, వారితో పాటు పలువురు




కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

**..మజీద్‌పూర్ జిపి ఆఫీస్‌ను డిస్పెన్సరీకి కేటాయించవద్దు..**

మజీద్‌పూర్ గ్రామపంచాయతీ కార్యాలయ భవనాన్ని గ్రామ మున్సిపల్ వార్డు ఆఫీస్‌గా కొనసాగించాలని, గ్రామ అవసరాలకు ఉపయోగించాలని, డిస్పెన్సరీకి కేటాయించవద్దని మేడ్చల్ ఎఎంసి ఛైర్మన్ బి.నర్సింలుయాదవ్, మేడ్చల్ ఎబ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జి.వేణుగోపాల్‌రెడ్డి, డైరెక్టర్ తుంకి బిక్షపతి, శామీర్‌పేట మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తుంకి రమేశ్, మండల నాయకులు ఊరడి వెంకటేశ, డి.వెంకటేశ, ఎ.భాస్కర్‌గౌడ్‌లు జిల్లా కలెక్టర్‌ను, అదనపు కలెక్టర్లను కలిసి కోరటం జరిగిందని, ఇటీవల కలెక్టర్ డిస్పెనర్సీరీకి కేటాయిస్తూ ఉత్తర్వులు జారీఅయినట్లు తెలిసిందని వెంటనే ఆఉత్తర్వులనువెనక్కి తీసుకోవాలని, మజీద్‌పూర్ గ్రామ ప్రజల అవసరాలకు గ్రామపంచాయతీ ఆఫీస్‌ను మున్సిపల్‌వార్డు ఆఫీస్‌గానే వినియోగించాలని వారు కోరారు.

## బకాయి ఉన్న కస్టమ్ మిల్లింగ్ బియ్యం తక్షణమే అందజేయాలి

### అదనపు కలెక్టర్ లింగ్యానాయక్



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్

**వికారాబాద్, సెప్టెంబర్18,ప్రభాతవార్తః** యాసంగి 2024-25 సీజన్‌కు సంబంధించి బకాయిలో ఉన్న కస్టమ్ మిల్లింగ్ బియ్యం మిల్లర్లు తక్షణమే పూర్తిగా అందజేయాలని, ఖరీఫ్, రబీ సీజన్లకు సంబంధించిన బియ్యం డెలివరీల ు వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ రైస్ మిల్లర్ల ను ఆదేశించారు.

గురువారం తన చాంబర్‌లో నిర్వహించిన రైస్ మిల్లర్ల జిల్లా సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, మిల్లర్లు తమ మిల్లు సామర్థ్యం మేరకు సీఎంఆర్ బియ్యాన్ని ఎఫ్‌సీఐకి సమయానికి అందజేయాలని కోరారు. మిల్లర్లు తమకు అప్పగించినధాన్యం పరిమాణానికి తగినట్టుగా బియ్యం సరఫరా చేసుకోవాలని, తమ బాధ్యతగా భావించాలని ఆయన మిల్లర్లకు సూచించారు. బ్యాంకు గ్యారంటీ లేకుండా ప్యాడీ ఇవ్వడానికి వీలు లేదని, తప్పనిసరిగా బ్యాంక్ గ్యారంటీ ఉండాలన్నారు.రైతులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా, గ్యాప్‌ఎక్కడ కూడా లేకుండా చూడాలన్నారు. ఎఫ్‌సీఐఅధికారులు డెలివరీలకు అ నుగుణంగా తగిన సంఖ్యలో గోదాముల ు ఏర్పాటు చేసి, జిల్లా యంత్రాంగానికి పూర్తి సహకారం అందించాలని పేర్కొన్నారు. గోదాముల్లో సరైన తరలింపు కోసం తగినంత మంది హమాలీలు ఏర్పాటు చేసుకోవాలని అధికారుల ు ఆయన కోరారు.జిల్లాలో స్థల కొరత ఉండకుండా గోదాము ు ప్రత్యామ్నాయంగా వినియోగించేందుకు ఎఫ్‌సీఐ చర్యలు తీసుకోవాలని, బియ్యం నిల్వ, రవాణా సులభతరం చేసేందుకు రైల్వేవ్యాగన్‌ల కేటాయింపు పెంచాలని సూచించారు.ఈ సమావేశంలో,జిల్లా పౌర సరఫరాల మేనేజర్ మోహన్ కృష్ణ,జిల్లాపౌరసరఫరాల అధికారి సుదర్శన్,శ్రీనివాస్ గుప్తా, శ్రీధర్‌రెడ్డి, రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం

### ఎమ్మెల్యేరామ్మోహన్‌రెడ్డి

**వరిగిసెప్టెంబర్1ప్రభాతవార్త :** పరిగిప్రభుత్వఆస్పత్రిలో,తెలంగాణప్రభుత్వం,టి.ఆర్.ఆర్ మెడికల్ కళాశాల ఆధ్వర్యంలో మహిళలకు ఉచిత మెగా వైద్య శిబిరాన్ని (స్వస్థ్ నారి సశక్త్ పరివార్ అభియాన్ మెగా ఆరోగ్యశిబిరం)పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ప్రారంభించారు. ఆసుపత్రిలో నిరోగులతోమాట్లాడి, వసతుల గురించి ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ. విద్య, వైద్య రంగాల అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం పెద్ద పీటవేస్తోందని, పరిగి నియోజకవర్గాన్ని విద్య,వైద్యరంగాల్లోఅభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నామన్నారు...ప్రజల ఆరోగ్యం,విద్య కోసం మరిన్ని కార్యక్రమాలను తీసుకువస్తామని తెలిపారు.. 2014లో రూ.5 కోట్లతో ప్రస్తుత ప్రభుత్వ ఆసుపత్రిని నిర్మించినామని,పరిగి ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలన్న దృఢ సంకల్పంతో, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ పరిగికి ఆహ్వానించి రూ.27 కోట్ల వ్యయంతో 30 పడకల ఆసుపత్రిని 100 పడకల స్థాయికి విస్తరించే పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందని తెలిపారు..ఈ ఆసుపత్రిని వికారాబాద్ గవర్నమెంట్ మెడికల్ కాలేజ్ కు అనుసంధానం చేసి, అక్కడి ప్రొఫెసర్లు, వైద్యులను రెగ్యులర్‌గా పరిగికి రావడానికి ఏర్పాట్లు చేస్తున్నామన్నారు .. పరిగి ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్యసేవలుఅందే అవకాశం ఏర్పడుతుందని తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో రైల్వే లైన్, ఆర్ఆర్ఆర్, రేడియల్ రోడ్డు, సాగునీటి ప్రాజెక్టులు, నేవీ రాడార్, విద్య, వైద్యం వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలతో లక్ష కోట్ల రూపాయలతో వికారాబాద్ జిల్లాను రాష్ట్రంలోనే నెంబర్ వన్‌గా అభివృద్ధి చేస్తామని తెలిపారు. అన్నారుఏర్పాటుచేసేలా చూడాలని మెడికల్ కళాశాల వ్యక్తులకు సూచించారు.



## మహిళ సంఘాలలో చేర్పించుట వంద శాతం పూర్తిచేయాలి

### -జిల్లా అదనపు కలెక్టర్ సుదీర్




సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్

**వికారాబాద్, సెప్టెంబర్18, ప్రభాతవార్త :** నిరుపేద,పేద మహిళల ు మహిళ సంఘాలలో చేర్పించుట వంద శాతం పూర్తిచేయాలని జిల్లా అదనపు కలెక్టర్ సుదీర్ అన్నారు.గురువారం కలెక్టర్ కార్యాలయం సమావేశ హాలు నందు మెప్మా సిబ్బంది, రిసోర్స్ పర్సన్స్ కి జిల్లా వ్యాప్తంగా మెప్మా కార్యాక్రమాలపైన ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. మహిళలు ఆర్థికంగా ఎదగాలంటే చదువు ఉండాలని, అందరు చదువుకోవాలని, మీరు చదువు కుంటూ మీ పిల్లల ు కూడా చదివిన్చాలన్నారు. మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం ఆరోగ్యంగా ఉంటుందన్నారు. ఎస్ఎల్ఫ్, టీఎల్ఫ్, ఎస్హెచ్జి ,పీడబ్ల్యుడి సంఘాల ు 100 శాతం పూర్తి చేయాలన్నారు. బ్యాంక్ లింకేజి ఈ సంవత్సరం 800 సంఘాలకు 100 కోట్లు ఇప్పించాలని, సెల్ఫ్ ఎంప్లాయ్మెంట్ ప్రోగ్రాంలో అందరికి బ్యాంకు రుణాలు ఇప్పించాలన్నారు. లోక కళ్యాణ మేళా అక్టోబర్ 2 వ తేది లోపు పూర్తి చేయాలని, లోన్ భీమా అప్లికేషన్స్ ఆన్లైన్లో పూర్తి చేయాలని తెలిపారు. అమ్రుత్ మిత్ర మొక్కలు నాటే కార్యాక్రమంలో మహళలు పాల్గొని మొక్కలు నాటాలన్నారు.జిల్లా లో నిరాశ్రయులకు నిర్మించిన షెల్టర్లను ఉపయోగంలోకి తీసుకురావాలని, మహిళ సభ్యుల ఉత్పత్తుల ు, వీది విక్రయదారుల ు అభివృద్ధిలోకి తీసుకు రావాలన్నారు.
ఈ సమావేశంలో ప్రాజెక్ట్ డైరెక్టర్ డిస్ట్రిక్ మిషన్ కోఆర్డినేటర్ రవి కుమార్, టి.ఎం.సి.వెంకటేష్, తాండూరు టి.ఎం.సి ఎన్.రాజేంద్ర ప్రసాద్, మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్పీకర్ ఆదేశాలమెరకు రోడ్డుమరమ్మత్తులు



**మర్పల్లి సెప్టెంబర్18 ప్రభాతవార్త :** మర్పల్లి పట్లూర్ ఆర్ అండ్ బి రోడ్డు సాయిబాబా మందిరం సమీపంలో నూతన కల్వర్టును నిర్మించి రోడ్డు పనులు చేయకపోవడంతో ఇక్కడ రోడ్డు గుంతల మయంగా మారి రాకపోకలకు పలు ఇబ్బందులు కలుగడంతో స్పీకర్ గడ్డం ప్రసాద్కుమార్ గురువారం నాడు అక్కడ రోడ్డు మరమత్తులు చేయించవలసిందిగా మర్పల్లి మండల కాంగ్రెస్ నాయకులను ఆదేశించడంతో రోడ్డుకు మట్టి పోసి,చిప్స్ తో గుంతలను పూడ్చివేశారు. మండల కాంగ్రెస్పార్టీ అధ్యక్షులు తుమ్మల సెరేష్యాదవ్, సోసైటి వైస్ చైర్మెన్ ఫసియోదీన్,మార్కెట్ వైస్ చైర్మెన్ మల్లేష్ యాదవ్,నాయకులు సురేష్,మన్నె సురేష్, సాయిపటేల్ ఉప్పరి నాగేష్,ధరంసింగ్, పంతులు, శీను వెంటక్రామిరెడ్డి, లడ్డు, శేఖర్ యాదవ్, దివారక్, విజయ్, గణేష్,ప్రశాంత్ పాల్గోన్నారు.

## బిజెపిలో చేరికలు

**మర్పల్లి,సెప్టెంబర్18ప్రభాతవార్త:** మర్పల్లి మండలంలోని కొంశట్టిపలి గ్రామానిచెందిన పలువురునాయకులు మండలపార్టీ అధ్యక్షులు రామేశ్వర్రెడ్డి ఆధ్వర్యలో నాడు చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండవిశ్వేశ్వర్రెడ్డి, జిల్లాకార్య దర్శి కేరళలక్ష్మయ్య అమర్నాథ్ ఆధ్వర్యంలో శ్రీనివాస్, రమేష్, దాసు,చాకలి రామేష్, పలువురు చేరినట్లు రామేశ్వర్రెడ్డి తెలిపారు.

## నిరుపేదలకు అండగా ఉంటా

**కీసర,సెప్టెంబరు18,ప్రభాతవార్త:** నిరుపేదలకు అండగా ఉంటానని దమ్మాయిగూడ మున్సిపల్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాండాల యాదగిరిగౌడ్ అన్నారు.గురువారం మున్సిపాలిటీ పరిధిలోని ఓల్డ్ విలేజ్లో నివసించే సత్యనారాయణ వంశిరాజ్ అనారోగ్యంతో మృతి చెందాడు.విషయం తెలుసుకున్న యాదగిరిగౌడ్ అతని కుటుంబాన్ని పరామర్శించి 5వేలరూపాయలఆర్థికసహాయం అందజేశారు. సత్యనారాయణ కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు.

## ఆపరేటర్ని పరామర్శించిన టియుటిఎఫ్ నాయకులు

కీసర మండలంలో ఎంఈఓ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్గా పనిచేస్తున్న చిరంజీవి తల్లి ఇటీవల ఆకస్మికంగా మృతి చెందింది.విషయం తెలుసుకున్న తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టియుటిఎఫ్) మండల శాఖ పక్షాన సానుభూతిని వ్యక్తం చేశారు. అనంతరం మృతురాలి కుటుంబానికి 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.చిరంజీవితల్లిపవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని మనోధైర్యంతో ముందుకు సాగాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు.లోరాష్ట్ర అధ్యక్షులురామినేనివెంకటేశ్వర్లు,రాష్ట్ర ఉపాధ్యక్షులు నూకలనర్సింగ్రావు, రాష్ట్రసంయుక్తకార్యదర్శితంగలపల్లిమోహన్బాబు,వ ుండల అధ్యక్షులుఆకారం శివక్రిష్ణ,ప్రధాన కార్యదర్శి పెదోళ్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## కొందుర్గు తహసిల్దార్గా ఆజం అలీ!

కొందుర్గు సెప్టెంబర్ 18. ప్రభాతవార్త : కొందుర్గు నూతన తహసిల్దార్ గా అజం అలీ గురువారం నాడు భాధ్యతలు చేపట్టారు. గురువారం నాడు తహసీల్ కార్యాలయానికి వచ్చిన ఆయనకు ఇంచార్జ్ తహసీల్దర్ రాకేష్ కుమార్ తో పాటు సిబ్బంది ఆయన ఘన స్వాగతం పలికారు. కేశంపేట మండలం నుంచి కొందుర్గు మండలానికి బదిలిపై వచ్చినట్లు తెలిపారు. అనంతరం ఆయన తాసిల్దార్ రాకేష్ కుమార్ నుండి బాధ్యతలను తీసుకున్నారు. వెంటనే ఆయన రెవెన్యూ సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించి మండల పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఆ తర్వాత మండల పాత్రికేయుల బృందం,అయోధ్య పురం తాండ గిరిజన నాయకులు తాసిల్దారు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అందుబాటులో ఉండి ప్రజలందరికీ సేవలు అందించేందుకు కృషి చేస్తానని ఆయన అన్నారు.

## ఏడవ వార్డుల్లో సునీత పర్యటన

**శామీర్పేట, సెప్టెంబరు 18, ప్రభాతవార్త**

తూంకుంట మున్సిపాల్టీలోని ఏడవ వార్డులో ఉన్న సమస్యలు తెలుసుకోవటానికి మున్సిపల్ డిప్యూటీ ఈఈ సునీత పర్యటించారు. గురువారం శామీర్పేట మండలం తూంకుంట మున్సిపాల్టీలోని ఏడవ వార్డులోని ఆర్టీసి కాలనీ, అయ్యప్ప,మల్లన్నల టెంపుల్స్ రోడ్లు, ద్వారకాపురి కాలనీ రోడ్లును ఆమె పర్యటించి సమస్యలను తెలుసుకున్నారు. ఏడవ వార్డులోని వివిధ కాలనీల్లో ఉన్న సమస్యలను మాజీ సర్పంచు ఎద్దు నాగేశ్తో పాటు స్థానికులతో కలిసి పర్యటించి తెలుసుకోవటం జరిగిందని, త్వరలో రోడ్ల ఇతర పలు సమస్యలను పరిష్కరిస్తామని ఆమె తెలిపినట్లు మాజీ సర్పంచు ఎద్దు నాగేశ్ తెలిపారు. ఇటీవల కురిసిన వర్షాలతో, కురుస్తున్న వర్షాలతో రోడ్లు పూర్తిగ అధ్వాన్నంగా మారాయని గుంతల మయంగా మారి వర్షపు నీటి నిల్వలతో ప్రజలకు ఇబ్బందులు ఏర్పడుతున్నట్లు తెలిపారు. ఆర్టీసి కాలనీ నుంచి అయ్యప్ప టెంపుల్ వరకు, మల్లన్న టెంపుల్ నుంచి ద్వారకాపురి కాలనీ వరకు ఉన్న రోడ్డు సమస్యలను మున్సిపాల్టీ అధికారులు త్వరలో పరిష్కరిస్తామని తెలుపటం జరిగిందని మాజీ సర్పంచు ఎద్దు నాగేశ్ తెలిపారు. సమస్యల పరిష్కారానికి మున్సిపల్ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని వారు కోరారు. వారితో పాటు మున్సిపల్ సిబ్బంది, మాజీ సర్పంచు బి.పద్మకృష్ణయాదవ్, వివిధ కాలనీల ప్రజలు పాల్గొన్నారు.

## శ్రీ గాయత్రీ ఆలయంలో 22 నుండి దసరా శరన్నవరాత్రోత్సవ వేడుకలు

**ఘట్కేసర్ రూరల్, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త:** పోచారం మున్సిపల్ అన్నోజిగూడ శ్రీ గాయత్రీదేవి శరన్నవరాత్రోత్సవాలు ఈ నెల 22 వ తేది నుండి అక్టోబర్ 2 వ తేది వరకు జరుగుతాయని ఆలయ నిర్వహకులు గురువారం నాడొక ప్రకటనలో తెలిపారు. దసరా శరన్నవరాత్రోత్సవాలకు ఆలయాన్ని అన్ని హంగులతో ముస్తాబు చేసే పనులను ఆలయ ట్రస్టు సభ్యులు అయిన మాజీ మున్సిపల్ చైర్మన్ బి. కొండల్ రెడ్డి పరిశీలించారు. ఈ 22 వ తేదిన అమ్మవారు భక్తులకు బాలాత్రిపురసుందరిదేవి అలంకరణతో దర్శనమిస్తారని తెలిపారు. 23 వ తేదిన అమ్మవారు శ్రీ గాయత్రీదేవి అలంకరణలో, 24 వ తేదిన రాజరాజేశ్వరిదేవిగా, 25 వ తేదిన అన్నపూర్ణదేవిగా, 26వ తేదిన మహంకాళిదేవిగా, 27వ తేదిన మహాలక్ష్మీదేవిగా, 28 వ తేదిన కామేశ్వరిదేవిగా, 29 వ తేదిన సరస్వతిదేవి అలంకరణలో, 30 వ తేదిన మహిషాసురమర్థినిదేవిగా అక్టోబరు 1 వ తేదిన ఆపరాజితాదేవిగా, 2 వ తేదిన విజయదుర్గాదేవి అలంకరణంలో అమ్మవారు భక్తులకు దర్శనమిస్తారని తెలిపారు.శరన్నవరాత్రోత్సవాలలో భాగంగా ఆలయంలో ప్రతి రోజు ఉదయం సుప్రభాతం, చండీవాహవనం, చతుషష్ట్యోపచార పూజలు,లలితసహస్రనామకుంకుమార్చన,మంగళహారతి, మంత్రపుష్పం, తీర్థప్రసాదవితరణ ఉంటుందని తెలిపారు. ఆలయ ముస్తాబు ఏర్పాట్లను మాజీ మున్సిపల్ చైర్మన్తో పాటు ఆలయ అర్చకులు కార్తీక్, కౌశిక్ దంపతులు పరిశీలించారు.



దసరా శరన్నవరాత్రోత్సవాలకు ముస్తాబు ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఆలయ ట్రస్టు సభ్యుడు మాజీ మున్సిపల్ చైర్మన్ బి. కొండల్ రెడ్డి తదితరులు.

## ఉత్తమ ఉపాధ్యాయులకు ఘనంగా జరిగిన సన్మానం



మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులకు జరిగిన సన్మానం,పాల్గొన్న జిల్లా ఆర్టీఏ మెంబర్ బి.జైపాల్రెడ్డి, ఎంఇఓ కమలాకర్,తదితరుల దృశ్యం

**శామీర్పేట, సెప్టెంబరు 18, ప్రభాతవార్త:**

శామీర్పేట మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులను మేడ్చల్ జిల్లా ఆర్టీఏ మెంబర్ బి.జైపాల్రెడ్డి, మండల ఎంఇఓ కమలాకర్లు ఘనంగా సన్మానించారు. శామీర్పేట ఎంపిడిఓ సమావేశ హాల్లో మండల స్థాయి ఉత్తమ ఉపాద్యాయులకు సన్మాన కార్యక్రమం జరిగింది. శామీర్పేట మండలంలోని వివిధ గ్రామాల్లోని పాఠశాలల్లో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులను మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ఆర్.శారద,టి.పద్మ, వి.జ్యోతి, ఎం.కవిత, బి.శ్వేత, ఎల్.అరుణ్కుమార్, జె.జాన్సీలను, జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన బి.మురళిని, రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపికైన ఎ.భానుప్రకాశ్లను ఘనంగా సన్మానించి మెమోంటోలను, ప్రశంస పత్రాలను అందజేసి వారిని సత్కరించారు. సన్మానాలు పొందిన వారిని జిల్లా ఆర్టీఏ మెంబర్ బి.జైపాల్రెడ్డి, శామీర్పేట మండల విద్యా అధికారి కమలాకర్లు ఉత్తమ ఉపాధ్యాయులుగా సన్మానాలు పొందిన వారిని అభినందించివిద్యారంగంలో మరిన్నిసేవలు అందించి మంచి పురస్కారాలు అందుకోవాలని సూచించారు. టిఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షులు పి.తిరుమలేశ్, ప్రధాన కార్యదర్శి యు.కుమార్, పిఆర్టియు టిఎస్ అధ్యక్షులు మహేశ్, ప్రధాన కార్యదర్శి గోపాల్, ఎస్టియు టిఎస్ అధ్యక్షులు సురేందర్, జిల్లా పిఆర్టియుటిఎస్ ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకట్రామ్రెడ్డి, టియుటిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు పి.రాజు, వివిధఉన్నతపాఠశాలలప్రధానోపాద్యాయులు గోపాల్, ఎం.మోహన్రెడ్డి, వెంకట్రెడ్డి,లక్ష్మి,పలువురుఉపాద్యాయులు పాల్గొన్నారు.

## బిఓసిడబ్ల్యూ నిధులు దారి మళ్లించొద్దు



**కీసర,సెప్టెంబరు18,ప్రభాతవార్త:**

బిఓసిడబ్ల్యూ నిధులు దారి మళ్లించొద్దని తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు చింతకింది అశోక్ అన్నారు.గురువారం దమ్మాయిగూడ చౌరస్తా వద్ద భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై సిఐటియు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డులో ఉన్న నిధులను దుర్వినియోగం చేయకుండా,ప్రైవేటు వ్యక్తులకు సంస్థలకు దారాధత్తం చేయకుండా ప్రభుత్వమే నేరుగా కార్మిక ప్రయోజనాలకే ఖర్చు పెట్టాలని బిఓసిడబ్ల్యూ డిమాండ్ చేశారు.అడ్డా కార్మికులకు సంక్షేమ పథకాలు సక్రమంగా అందే విదంగా కృషి చేయాలన్నారు.కార్మిక శాఖ సంబందిత అధికారులు ప్రతి అడ్డాలో సమగ్ర సర్వే నిర్వహించి కార్మికులు అందరిని వెల్ఫేర్ బోర్డులో పేర్లు నమోదు చేసే విదంగా కృషి చేయాలన్నారు.కార్మికులకు అందరికి హెల్త్ కార్డులు లేబర్ కార్డులు అందజేయాలన్నారు.కార్మికులకు మౌలిక సదుపాయాలైన అడ్డ మీద షెడ్డు ఏర్పాటు చేయాలన్నారు.త్రాగునీరు ఏర్పాటు చేయాలన్నారు. టాయిలెట్లు ఏర్పాటు చేసి 5 రూపాయలకే బోజనం ఏర్పాటు చేయాలన్నారు.అర్హులైన భవన నిర్మాణ కార్మికునికి డబుల్ బెడ్ రూం ఇల్లు మంజూరు చేయాలన్నారు.భవన నిర్మాణ కార్మికునికి 55 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్క కార్మికునిని 10 వేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.గ్రామీణ ఉపాధి పథకాన్ని పట్టణ ఉపాధి పథకం ద్వారా ప్రతి కార్మికునికి 200 రోజులు పని కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు రోషన్, రాజు, జంగయ్య, వెంకటయ్య ,శ్రీనివాస్, యాదగిరి,నాగరాజు,మహిళానాయకురాల్లు యాదమ్మ,సోని తపాల్గొన్నారు.

## టి ఆర్ సి ని వెంటనే అమలు చేయాలి

### పెండింగ్ లో ఉన్న డిఎ లను విడుదల చేయాలి : టీస్ యూ టీ ఫ్రెండ్స్ డిమాండ్




**కేశంపేట సెప్టెంబర్ 18 ప్రభాతవార్త:**

ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు రావలసిన 5పెండింగ్ డి ఏ లను వెంటనే విడుదల చేయాలని అలాగే 01/07/2023 నుండి రావాలసిన పిరిసిని తక్షణమే అమలు చేయాలని టీస్ యూటీఎఫ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం కేశంపేట మండలంలో వివిధ పాఠశాల లను టీ స్ యూ టీ ఎఫ్ కేశంపేట కమిటీ సందర్శించింది.ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి నర్సిములు మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టో లో ప్రకటించిన విధంగా సీపీస్ విధానాన్ని రద్దు చేసి ఓ పి ఎస్ ను అమలు చేయాలని కోరారు. 30 నుండి 40సంవత్సరాలు సర్వీస్ చేసిన ఉద్యోగికి రిటైర్డ్ అయిన తరువాత పెన్షన్ లేకపోవడం అన్యాయం అన్నారు, పెన్షన్ రాకపోవడంతో ఆ కుటుంబం పరిస్థితి ఇబ్బందికరంగా ఉంటుంది తెలిపారు .సీపీస్, యూపీస్ విధానాలు ఏవి కూడా కటుంబానికి భద్రతను ఇవ్వవు కాబట్టి ప్రభుత్వం ఒపీస్ ను అమలు చేయాల్సిందే అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .అలాగే పెండింగ్లో ఉన్న బిల్స్ ను వెంటనే ఉపాధ్యాయుల ఖాతాలో జమ చేసి అన్ని పాఠశాల ల్లో నాన్ టీచింగ్ స్టాఫ్ ను నియమించాలన్నారు. ఉపాధ్యాయలకు బోధ నేతర పనులు కేటాయించ వద్దన్నారు, ఆన్లైన్ పనులు చేయడానికి ప్రత్యేకమైన సిబ్బందిని కేటాయించి ఉపాధ్యాయుని తరగతి గదికే పరిమితం చేయాలని, అప్పుడే పిల్లలకు నాణ్యమైన విద్య అందుతుందని అన్నారు.టీఎస్ యుటీఎఫ్ కేశంపేట మండల అధ్యక్ష,ప్రదాన కార్యదర్శి జె.జ్యోతి,కె.రామకృష్ణ ఉపాధ్యక్షులు ఏ. వినిత్ కోశాధికారి బి.చిన్నారావు మల్లికార్జున్ పాల్గొన్నారు.

## హామీల అమలులో కాంగ్రెస్ సర్కార్ విఫలం

### మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్రెడ్డి



**కొడంగల్,సెప్టెంబర్ 18ప్రభాతవార్త:**

గత ఎన్నికలకు ముందు ఇచ్చిన 420 హామీలు,ఆరు గ్యారెంటీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలం చెందిందని మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్రెడ్డి అన్నారు.గురువారం కొడంగల్లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై సీఎం రేవంత్రెడ్డిపై పదునైన విమర్శలతో విరుచుకుపడ్డారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తి కావస్తున్నా ఇచ్చిన హామీలను ఎక్కడా అమలు కావడం లేదని ఆరోపించారు.సంవత్సరానికి రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామన్నారు .ఎక్కడున్నాయి ఉద్యోగాలు అంటూ ప్రశ్నించారుఅంతేగాక గ్రూప్ వన్ పోస్టులు ఒక్కొక్క పోస్టుకు మూడు నుంచి ఐదు కోట్ల వరకు సీఎం తోటి మంత్రీ వర్గీయులు అమ్ముకున్నారని సొంత పార్టీకి చెందిన కాంగ్రెస్ ఎమ్మెల్యే రాజగోపాల్రెడ్డి ఆరోపించడం గమనార్హం అన్నారు.మహిళలను కోటీశ్వరులను చేస్తానన్న సీఎం రేవంత్రెడ్డి తిండి లేక యూరియా గురించి రెండు మూడు రోజులు అగ్రికల్చర్ కార్యాలయం ముందు పడిగాపులు కాస్తున్నా ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేదని ఎద్దేవా చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ఏ రంగానికి న్యాయం చేయకుండా అన్యాయం చేస్తున్నదని విమర్శించారు.నిరుద్యోగులు,రైతులు రాష్ట్ర ప్రజలు అందరూ కాంగ్రెస్ ప్రభుత్వంపై తిరగబడి ప్రభుత్వాన్ని దింపే కార్యక్రమం త్వరలోనే ఐదారు నెలల్లోనే చేస్తారన్నారు.రాష్ట్రంలో ఎన్నికల హామీలు అమలు కానందన 10 మంది కాంగ్రెస్లో చేరిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు రాజీనామా చేసి మళ్ళీ ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు.స్దానిక ఎన్నికలు నిర్వహించాలన్న కాంగ్రెస్పై నమ్మకం లేక ఓడిపోతారని ప్రభుత్వం పడిపోతుందనే భయంతోనే ఎన్నికలు పెట్టడం లేదన్నారు.స్దానిక ఎన్నికలు లేక రెండు సంవత్సరాలు గడుస్తుండడంతో గ్రామాల్లో పాలన పడకేసిందనే సోయి సీఎంకు లేదన్నారు.పక్క రాష్ట్రం కర్నాటక రాష్ట్రంలాగా స్దానిక ఎన్నికలను ఎగవేసే కార్యక్రమం చేసే విధంగా కనిపిస్తుందని,సీఎంకు దమ్ముంటే స్దానిక ఎన్నికలు పెట్టాలని డిమాండ్ చేశారు.పాలమూరు బిడ్డను అంటూ ఏ సభలో అయినా సీఎం రేవంత్రెడ్డి చెప్పుకుంటూఉంటాడని,పాలమూరు బిడ్డ అయితే పాలమూరు,రంగారెడ్డిఎత్తిపోతలపథకాన్నిఎందుకు మరుగున పడేవాడని ప్రశ్నించారు. పాలమూరు,రంగారెడ్డి ప్రాజెక్టు 90 శాతం పనులు పూర్తి కావడం జరిగిందని, మిగితా 10 శాతం పనుల్లో రూ.4000వేల కోట్లు ఖర్చు పెడితే కాలువల తవ్వితే కొడంగల్ నియోజకవర్గంలోని 1లక్ష50వేల ఎకరాలకు సాగునీరు అందడంతో పాటు కొడంగల్ ప్రాంతం సస్యశ్యామలం అవుతుందన్నారు.దీనిని పక్కనపెట్టి కేసీఆర్కు ఎక్కడ పేరు వస్తుందోనని నారాయణపేట్ ,కొడంగల్ ఎత్తిపో పథకాన్ని ప్రారంభించారన్నారు.ఏ పర్మిషన్ లేకుండా కొడంగల్,నారాయణపేట్ ఎత్తిపోతల పథకాన్ని ప్రారంబిస్తే ఎన్జిటి వాళ్ళు కోర్టులో కేసు వేసి ఆపినారని తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్రెడ్డికి ఏ పని చేసినా పర్మిషన్ తీసుకొని చేయాలని ఇంగితజ్ఞానం కూడా లేదన్నారు.పాలమూరు,రంగారెడ్డి డిజైన్ చేసి ప్రారంబిస్తే ఉమ్మడి మహబుబ్నగర్ జిల్లా మొత్తానికి నీళ్ళు వస్తాయని తెలిపారు.ఈ సమావేశంలో కొడంగల్,బొంరాస్పేట్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దామోదర్రెడ్డి,కోట్ల యాదగిరి,మాజీ మున్సిపల్ కౌన్సిలర్ మధుసుదన్యాదవ్,మాజీ పీఏసీఎస్ అధ్యక్షులు విష్ణువర్ధన్రెడ్డి, మధుసూదన్ రెడ్డి, నవాజ్, మాజీ సర్పంచ్ రమేష్ బాబు, నర్మదకిష్టప్ప,సముద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పరిగిలో ప్రైవేట్ ఆర్టీసీ డ్రైవర్ల సమ్మె



**పరిగి సెప్టెంబరు18, ప్రభాతవార్త :**

వికారాబాద్ జిల్లా పరిగి డిపోలో ప్రైవేట్ ఆర్టీసీ డ్రైవర్లు, డిపో అధికారులు ఇబ్బందులకు గురి చేస్తున్నారంటూ నిరసన వ్యక్తం చేస్తూ, బస్సులను డిపోలో నిలిపి సమ్మెకు దిగారు. గురువారం పరిగి డిపోకు చెందిన ప్రైవేటు బస్సుల డ్రైవర్లు సమ్మెకు దిగడంతో విద్యార్థులు, ఉద్యోగులు, ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. గంటల తరబడి బస్టాండ్ ఆవరణలోనే వేచి చూశారు... పరిగి డిపోలో 31 ప్రైవేటు బస్సులు ఉండగా,,, పరిగి హైదరాబాద్, పరిగి వికారాబాద్, పరిగి షాద్నగర్, పరిగి మహబూబ్నగర్, పరిగి కొడంగల్రూట్లల్లోప్రైవేట్ఆర్టీసీ బస్సుల సేవలు నిలిచిపోయాయి.ప్రైవేట్ డ్రైవర్లు మాట్లాడుతూ, బస్సులలో కెపాసిటీకి మించి ప్రయాణికులను ఎక్కించుకోవాలని డిపో అధికారులు ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ఎక్స్ప్రెస్ బస్సు లను కూడా ప్రతి స్టాప్ లో ఆపమంటున్నారని, పరిగి డిపో మేనేజర్ సమస్యలు పరిష్కరించడం లేదని నిరసన వ్యక్తం చేస్తున్నామన్నారు. బస్సు ఆపడం లేదంటూ ఫిర్యాదులు వస్తే విచారణ లేకుండానే, డిపో మేనేజర్ తమపై చేపడుతున్నారని ప్రైవేట్ ఆర్టీసీ డ్రైవర్లు తెలిపారు. ప్రవేట్ బస్సులు నిలిచిపోవడంతో వికారాబాద్ డిపో నుంచి నాలుగు బస్సులు ,తాండూర్ డిపో నుంచి మరో నాలుగు బస్సులు తెప్పించి నడిపిస్తున్నామని డిపో మేనేజర్ సుఖేందర్ రెడ్డి తెలిపారు. సమ్మె చేస్తున్న డ్రైవర్ల సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని డిపో మేనేజర్ అన్నారు.

## రోప్ స్కిప్పింగ్ లో శ్రీబిందు శ్రీసింధులకు జాతీయ అవార్డు

### బాలికలను సన్మానించిన క్రీడాశాఖ మంత్రి వాకిటి శ్రీహరి



**యాచారం,సెప్టెంబర్ 18, ప్రభాతవార్త**

అండర్ 19 రోప్ స్కిప్పింగ్ లో యాచారం మండల పరిధిలోని మంతన్ గౌరెల్లికి చెందిన జ్యోతి జైపాల్ నాయక్ కూతుర్లైన అక్కా, చెల్లెళ్ళు సత్తా చాటారు.హైదరాబాద్ నగరంలోని పికెట్ స్కూల్ లో జరిగిన 54వ జాతీయ స్థాయి క్రీడాల్లో భాగంగా, 25 రాష్ట్రాల క్రీడాకారులు పాల్గొన్న ఈ పోటీల్లో శ్రీబిందు, శ్రీసింధులు జాతీయ స్థాయి అవార్డు సాధించారు. ఈ సందర్భంగా వారిని తెలంగాణ రాష్ట్ర క్రీడశాఖమంత్రి వాకిటి శ్రీహరి, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డిలు సన్మానించారు. మునుముందు కూడా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో సత్తాచాటాలని దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా పలువురు యాచారం మండల నాయకులు, విద్యాధికులు మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంత వాతావరణం లో పెరిగి, ఎంతో కష్ట పడి ఉన్నత స్థానానికి వచ్చి, తన కూతుర్లకు కార్పొరేట్ విద్యను అందిస్తూ వారి భవిష్యత్ కు పూల బాట వేస్తున్న బిందు, సింధు తల్లిదండ్రులు జ్యోతి, జైపాల్ నాయక్ ను అభినందనలతో కొనియాడారు. తల్లిదండ్రులకు బిందు, సింధులు ఇలానే మరెన్నో అద్భుతాలు సృష్టించి పేరు తీసుకు రావాలని, ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరారు. బీకేఆర్ ఫౌండేషన్ చైర్మన్ బాలకృష్ణ రెడ్డి,బలరాం రెడ్డి, శరత్బాబు, పాల్గొన్నారు.

## మండలంలో సేవ్ టీచర్స్ సభ్యత్వ నమోదు

**యాచారం,సెప్టెంబర్ 18, ప్రభాతవార్త..**

యాచారం మండలంలోని కొత్తపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సేవ్ టీచర్స్ కార్యక్రమం గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమం అధ్యక్షుడు ముచర్ల విజయ్ కుమార్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు నిర్వహించారు. ఈ సందర్భంగా యాచారం మండలంలోని ఎం పి యూ పి ఎస్ మంథన్ గౌరెల్లి, ఎం పి పి ఎస్ మాల్, జెడ్ పి హెచ్ ఎస్ మాల్, ఎం పిపిఎస్ మాల్ మార్కెట్, ఎం పి పి ఎస్ నల్లవెల్లి, జెడ్ పిహెచ్ ఎస్ నల్లవెల్లి, ఎం పి యూ పి ఎస్ తక్కళ్లపల్లి, తమ్మలోని గూ డ పాఠశాలలో సభ్యత్వం నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు బత్తుల మధుకర్ రెడ్డి మాట్లాడుతూ... సేవ్ టీచర్స్ సంఘంపై నమ్మకంతో సంఘ సభ్యులుగా చేరిన సోదర ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులకు సంఘ పక్షాన కృతజ్ఞతలు . జీఓ 317 ద్వారా జిల్లాలోకి క్యాడర్ స్ట్రెంగ్త్ కు మించి వివిధ జిల్లాల నుండి వచ్చిన వారిని వెనక్కి పంపే వరకు న్యాయం పోరాటంతో పాటు ప్రత్యక్ష పోరాటం చేస్తాము అని హామీ ఇచ్చారు. రాష్ట్రపతి ఉత్తర్వులు పి ఓ 2018లో పొందుపర్చిన ఉద్యోగుల స్థానికతకు రక్షణ కల్పించే విధంగా న్యాయం పోరాటం చేస్తున్నామని, పదోన్నతులు, బదిలీలల్లో రంగారెడ్డి జిల్లా ఉపాధ్యాయులకు,నిరుద్యోగులకు జరిగిన అన్యాయాన్ని సరిచేసేవరకు మా పోరాటం కొనసాగిస్తాం అని తెలిపారు. ఉపాధ్యాయుల వృత్తిపరమైన అన్ని ఇతర సమస్యల పట్ల గురుతర బాధ్యతతో పని చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ రెడ్డి ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షులు బత్తుల మహేందర్ పాల్గొన్నారు.

## క్రీడల్లో రాణించాలి... ఉన్నతంగా ఎదగాలి...

### - షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**షాద్నగర్రూరల్, సెప్టెంబర్ 18, (ప్రభాత వార్త) :**

క్రీడల్లో రాణిస్తే దేశ స్థాయిలలో గుర్తింపు వస్తుందని, ప్రతి ఒక్కరు చదువుతో పాటు క్రీడలోన్ల రాణించాలని, ఉన్నతంగా ఎదగాలని షాద్నగర్ శాసనసభ్యులు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో గురువారం ఫరూఖ్నగర్ మండల స్థాయి క్రీడలను కిషన్ నగర్ సమీపంలోని ఇండియాన్ హైట్స్ పాఠవాల ఆవరణలో నిర్వహించారు. మండల ఎంఈఓ మనోహర్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్యఅతిథిగా హాజరై క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో కరచలనం చేసి వారికి ఆల్దిబెస్ట్ విషెస్సను అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అనంతరం ఆయన మాట్లాడుతూ... విద్యార్థులకు చదువుతో పాటు ఆటలు ఎంతో అవసరమని, క్రీడలతో శారీరకంగా, మానసికంగా మరింత ధృడంగా ఉంటారని, క్రీడలోన్ల రాణిస్తే ప్రపంచ స్థాయి గుర్తింపు వస్తుందన్నారు.

పాఠశాల స్థాయిలోనే గ్రామీణ స్థాయి విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసి వారికి మరిన్ని మెలుకువలు నెర్పిస్తే ఉన్నత శిఖరాలను చేరుకుంటారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి విద్యార్థుల భవిష్యత్తు కోసం అన్ని విధాల కృషి చేస్తుందని అన్నారు. ఉజ్వల భవిష్యత్ అందించాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. విద్యార్థులకు అన్ని రకాలుగా సహకరిస్తున్న ఉపాధ్యాయులకు ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. మండల స్థాయిలో నిర్వహించే కబడ్డీ, వాలీబాల్, ఖోఖో తదితర క్రీడలకు మండలంలోని 20 పాఠశాలల నుంచి సుమారు 550 మంది బాలబాలికలు పోటీలకు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ భువనేశ్వర్, ద్రాక్షాయిణి, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ బాబార్ఖాన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీకాంత్రెడ్డి, బాల్రాజ్, రాయికల్ శ్రీనివాస్, వాద్యాల నర్సింహ్మారెడ్డి, ఖదీర్, వీర్లపల్లి నర్సింలు, అన్వర్, హాజీపల్లి సుదర్శన్, లింగారెడ్డిగూడ ఆశోక్, నందిగామ సురేష్ షాద్నగర్ జోనల్ సెక్రటరీ వి.బాలయ్య, సీనియర్ వ్యాయమ ఉపాధ్యాయులు రాజశేఖర్రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు జగదీష్, లక్ష్మణ్, అనిత, సంగీత, చంద్రశేఖర్, శ్రీలత, రవికుమార్, సుజాత, నర్మదా, రాధిక, తదితరులు పాల్గొన్నారు.